

# ప్రజాజ్యోతి

ఖమ్మం

బుధవారం 17 ఏప్రిల్ 2024


## గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు

**ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**

గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసేలా ప్రణాళిక రచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు బీమా తరహాలో గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తామన్నారు. గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ రెబల్

# అభ్యర్థిగా పోటీ చేస్తా...!

### మతం-బిజెపి, ప్రాంతం-బిఆర్ఎస్,కులం-కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి

### విలేఖరుల సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త మద్దిశెట్టి అజయ్ బాబు



**ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త మద్దిశెట్టి అజయ్ బాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా ఉంటామని ఆదుకుంటామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలాయన్నారు. పోడుభూమి సాగు విషయంలో గిరిజనుల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులపై దాడి పేరుతో గిరిజనులపై అక్రమ కేసులు, స్టేషన్లో పెట్టి క్రూరమైన దాడులు చేస్తే హామీ ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మంత్రులకు తెలియజేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం బడుగు బలమైన వర్గాల సంక్షేమం కోసం, జిల్లా సమగ్ర అభివృద్ధి, రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకే ఈ ఎన్నికల్లో పోటీగా నిలబడుతున్నామన్నారు.

మిగతా 2 లో..

## తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించారు

: ఎంపీ రవిచంద్ర.

-న్యాయవాదుల పట్ల మహానేత కేసీఆర్ గారికి ప్రత్యేక గౌరవాభిమానాలు ఉన్నాయి: ఎంపీ రవిచంద్ర.

-న్యాయవాదుల సంక్షేమ నిధికి కేసీఆర్ 100కోట్లు ఇచ్చారు: ఎంపీ రవిచంద్ర.

**ఖమ్మం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**



జూబ్లీ క్లబ్ కళ్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ సమ్మేళనంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.న్యాయవాదుల పట్ల మహానేత కేసీఆర్ గారికి ప్రత్యేక గౌరవాభిమానాలు ఉన్నాయన్నారు.కేసీఆర్ న్యాయవాదుల సంక్షేమ నిధికి 100కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.

ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జూబ్లీ క్లబ్ కళ్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ సమ్మేళనంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సమ్మేళనంలో ఎంపీ రవిచంద్ర

మిగతా 4 లో..







## పాలేరు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన.. చావా శివరామకృష్ణ.

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పాలేరు నియోజకవర్గ ప్రజలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



మిగతా 2 లో..

# నామినేషన్ల ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ సమయంలో నూతన కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు చర్యలు ఉండాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రక్రియ అంతా పూర్తి నిఘాతో ఉండేందుకు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, అదనపు డిసిపి ప్రసాద రావు, టౌన్ ఏసీపీ రమణ మూర్తి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల విధివిధానాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి వివరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.** రేపటి నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నామినేషన్ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29, మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. ఉపసంహరణ కు అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు, మిగతా అభ్యర్థులకు రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అంతా సిసి టివి కెమెరాల నిఘా ఉంటుందని, ఎన్నికల సంఘానికి లైవ్ టెలికాస్ట్ అవుతుందని, ప్రతిదీ రికార్డ్ అవుతుందని ఆయన అన్నారు. ఈ నెల 17 న వ్యయ పరిశీలకులు, 23న సాధారణ, పోలీస్ పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు, ఎస్ఎస్టీ టీములు ఈ నెల 18 నుండి పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 102 కేసులు నమోదు అయినట్లు, 96 మద్యం కేసులు ఉన్నట్లు, రూ. 1.50 కోటి నగదు సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే నిఘాను పటిష్టం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఎవరైనా ధన, మద్యం, ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తా...!

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల్లో పోటీ చేసే ముందు రాజకీయపార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కి ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయకుండా, రాజకీయంగా ప్రలోభాలకు గురిచేస్తూ మతం పేరుతో క్రైస్తవులపై, ముస్లింలపై, కులం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై అన్ని రాజకీయ పార్టీలు ధమనకాండ జరపడం సహించలేకపోతున్నామన్నారు. హిందూ దేశంగా మార్చాలనే బిజెపి-ఆర్ఎస్ఎస్ కుట్రలను అడ్డుకుంటామని, కాంగ్రెస్ పార్టీలో కేవలం రెడ్డి వర్గం, అగ్రవర్ణ నేతలే ఆదిపత్యం చలాయించే ధోరణికి నిరసనగా పార్టీ రెబల్ అభ్యర్థిగా, బిసి నేతగా ఎన్నికల బరిలో మా సత్తాను చాటుతామన్నారు. మద్దతు ప్రకటించిన బహుజన ముక్తి ఆల్ ఇండియా పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్, తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ క్రిస్టియన్, ముస్లిం దళిత్ డిఫెన్స్ ఫోర్స్ రాష్ట్ర నేతలు డి. నవీన్ నాయక్, ఎస్.కే జాన్ పాషా లకు ధన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా కొనక రాందాస్ నాయక్ ను ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో రాజులపాటి ఐలన్న, గుగులోత్ రమేష్, కూనం సూరయ్య, రచ్చ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతుల కల్పనను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**



పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల, గణేశ్వరం గ్రామాల్లో పర్యటించి, ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో సౌకర్యాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. చెరువు పూడికతీత లో తీసిన మట్టిని రైతులు పొలాలకు తీసుకువెళ్తున్నది అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో నీడకు, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీఓ సన్యాసయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.



# పాలేరు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన.. చావా శివరామకృష్ణ.

(మొదటి పేజీ తరువాయి..)

లోక కల్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర భార్యాభర్తల బంధం అజరామరమైనదని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని అభివర్ణించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని సీతారామచంద్రులను చావా శివరామకృష్ణ ప్రార్థించారు. దర్మబద్ధమైన ఆదర్శ జీవితానికి, ప్రజాభీష్ట పాలనకు శ్రీరాముడే మార్గదర్శి అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అభివర్ణించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని, రాముల వారి కల్యాణాన్ని నియోజకవర్గ ప్రజలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నేడు సాయం సంధ్య వేళలో రాములోరి కళ్యాణం

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనందిని దంపతులు.




**ముదిగొండ ఏప్రిల్16(ప్రజా జ్యోతి)** మండలపరిధిలో ముత్తారం (చిన్న భద్రాచలంగా పిలవబడే) గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం సాయం సంధ్య వేళలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నది.ప్రతి ఏడాది ముత్తారం దేవాలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఈయాడాది కూడా జరిగే రాములోరి కళ్యాణంలో,ఈప్రాంత భక్త,ప్రజానీకం అధికసంఖ్యలో పాల్గొని కనుల పండుగగా తిలకించనున్నారు.భద్రాచలంలో ఉదయం శ్రీరాముని కళ్యాణం జరిగితే ముత్తారంలో సాయంత్ర వేళలో జరగటం విశేషం.భద్రాచలంలో రాముల వారి కళ్యాణ ముగియగానే అక్కడ నుండి ముత్యాల తలంబ్రాలు,స్వామి వారి పట్టు వస్త్రాలు ముత్తారం తీసుకొచ్చి దేవాలయ ఇంచార్జ్ ఈవో రెంటాల సమత పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవాచార్యులు, శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం వైభవంగా జరుప నున్నారు.ముత్తారం, కోదం డరామపురం వనం వారికి ష్టాపురం,వల్లాపురం అమ్మపేట, పమ్మి మల్లన్నపాలెం,చిరుమర్రి, కమల పురం,పండ్రేగుపల్లి తదితర గ్రామాల ప్రజలు శ్రీరాముని కళ్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. ముఖ్య అతిథిగా మల్లు మల్లు భట్టి విక్రమార్క దంపతులు హాజరు.ముత్తారం సీతా రామచంద్రస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం శ్రీరామనవమి పండగ వేడుకల్లో జరిగే శ్రీరాముని కళ్యాణంకు మధిర శాసనసభ్యులు,రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కనందిని దంపతులు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

---

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



**ఎర్రుపాలెం, ఏప్రిల్16, ప్రజా జ్యోతి:** మండలంలోని జమలాపురం గ్రామంలోనీ వాసిరెడ్డి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల లో ప్రతి గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజా ప్రభుత్వంగా పేరుగావించింది. ఈరోజు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తాం అని నాలుగు నెలలు గడిచిపోయింది, ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన హామీలు ఒకటి నెరవేరలేదు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నది, కనీసం మన బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ప్రవేశపెట్టిన పథకాలు రైతుబంధు కూడా అమలుపరచలేని స్థితిలో ఉంది. కెసిఆర్ పల్లెటూర్లో పుట్టి, పల్లెటూరులో పెరిగి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి రైతుకు పెట్టుబడి రైతుబంధు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తూ, రైతు బీమా ఇస్తూ రైతుకు కావాల్సిన నీళ్లు, రైతుకి కావాల్సిన నాలుగు గంటలు కరెంటు, అలాగే పండించిన పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటను బిఆర్ఎస్ ప్రభుత్వమే కొన్నది. ఇలా రైతుపక్షపాతిగా మన బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వాన్ని నడిపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలు బాగు కోరుకొని పల్లెలు బాగుంటే పట్టణాల బాగుంటాయని రాష్ట్రాలు బాగుంటాయని దేశం బాగుంటుందని అన్నారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు. నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల ధ్యాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు. కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలొనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను. గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు. కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు.ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి నామాన్ని గెలిపించాలని కోరారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు. జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను%ా

# షార్ట్ సర్క్యూట్తో ఫ్రూట్ షాప్ దగ్ధం

## ప్రక్క షాపులకు ప్రమాదం

**కల్లూరు ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):**



మెయిన్ రోడ్డు లో రాజ్యలక్ష్మి సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్నటువంటి షేక్ నసీర్ పాషా ఫ్రూట్ షాప్ దగ్ధం, పక్కనున్న పంచర్ టైర్ షాపు, కొలిమి షాపు,సోడా షాపు, లకు ప్రమాదం జరిగింది. కల్లూరు మెయిన్ రోడ్ లో తెల్లవారుజామున సుమారుగా 5 గంటలకు అగ్ని ప్రమాదం జరిగి ప్రముఖ ఫ్రూట్ షాపు అయిన ఫేక్ నసీర్ పాషా షాపు పూర్తిగా దగ్ధమైనట్లు షాపు యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని షాపు యజమానితో మాట్లాడి ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి చరవాణి ద్వారా ఘటన వివరాలు తెలియ పరచడం జరిగింది.జరిగిన నష్టం భారీగానే ఉన్నట్లు తెలిపారు. ఫ్రూట్ షాప్ లో చాలా రకాల ఫ్రూట్స్ అరటి గెలలు ఆపిల్స్,దానిమ్మ, పుచ్చకాయలు,ద్రాక్ష,కర్బూజా, మొదలగు రకాలైన పండ్లు పూర్తిగా దగ్ధమైనట్లు గమనించారు.బాధితులకి న్యాయం చేస్తానని రాష్ట్ర నాయకులు దయానంద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్ర రావు,ఏనుగు సత్యంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఉపాధ్యాయుల రక్తదానం

**బోనకల్, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:**

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం నిర్వహించిన రక్తదాన శిబిరంలో బోనకల్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు కె. రమేష్ (పి ఎస్ రామాపురం ) జి.శ్రీనివాస్( పిఎస్ నారాయణపురం) వి.ప్రమీల( జెడ్పీఎస్ఎస్ రావినూతల)పి. గోపాల్ రావు( పిఎస్ రావినూతల హెచ్ డబ్ల్యు) రక్తదానం చేశారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అయిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి యం ఇందిరాజ్యోతి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వి. రాంబాబు జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు బి .ప్రీతం మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మండలల నాయకులు కే .సౌభాగ్య లక్ష్మి చంద్రప్రసాద్, పి. పుల్లారావు టి .లక్ష్మి, పి .నరసింహారావు చిన్న రంగారావు జిల్లా కోటయ్య సిహెచ్ కోటేశ్వరరావు , వి మురళి నారాయణ ఎం లవకుశ నసీమా సుల్తానా, నరసింహారావు, పీ పుల్లారావు అభినందించారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిరుపేదరాలికి కుట్టు మిషన్ వితరణ

**ఖమ్మం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిరుపేదరాలైన శుక్రవారపుపేట, ఖమ్మం వాస్తవ్యురాలు శ్రీమతి డి. సరస్వతి కి రు 8000/-లు విలువ చేసే కుట్టు మిషన్ వితరణ చేయడం జరిగినది.ఊ-లయన్స్ క్లబ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ....ఎంతోమంది నిరుపేద ఒంటరి మహిళలు ఆర్థిక సహకారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని మాకు తోచినంతలో కొంత మందికైనా మా సభ్యుల ద్వారా సహాయ సహకారాలు అందించినందుకు మాకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ఇంకా సహకారం కావలసినవారు ఎవరైనా ఉంటే వారి వివరాలు మా దృష్టికి తీసుకురావాలి అని కోరారు. ొఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు పాయల నాగేశ్వరరావు,అవోపా క్రిష్ణమూర్తి, అత్తలూరి గోవర్ధన్, మేకా దుర్గా నాగేశ్వరరావు,గెల్లా శ్రీరామ్, కొంకి మళ్ళ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు..వ్యవసాయ బావులను సందర్శించిన తహసిల్దార్

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు ప్రణాళికలు వ్యవసాయబావులు పరిశీలన.

### తహసిల్దార్ పీవీ రామకృష్ణ

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :**



తిరుమలాయపాలెం మండలం లోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విపీ గౌతమ్ అధికారులను ఆదేశించడం తో తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ పి వి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండలంలోని ఏలువారిగూడెం, బీరోలు, బంధంపల్లి, గ్రామాలలో పర్యటించి మంచినీటి బావులను సందర్శించారు. రెండు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు ప్రణాళికలు చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. బీరోలు, బంధంపల్లి, ఏలు వారి గూడెం సమీపంలో ఉన్న వ్యవసాయ బోర్లను ఆయన సందర్శించారు. మంచినీటికి ఉపయోగపడే బావులను గుర్తించి వాటి ద్వార తాగునీరు అందించే ప్రయత్నం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వారం రోజులైతే వరి పొలాలకు నీరు కూడా అవసరం ఉండదని, ఈ బోర్లను అందుబాటులోకి తీసుకుంటామన్నారు. గ్రామాల వారికి తాగునీటి సరఫరా, ప్రస్తుత పరిస్థితులు, రాబోవు రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పి వి రామకృష్ణ దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి కే రాములు, ఏలు వారి గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి దీప్తి, బీరోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ వెంకట్రావమ్మ, పి అనిల్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిను జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ సునీల్.

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**



నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, నూతన కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను ఆయన అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రూటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ ఫారం 26 ద్వారా సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరపున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన అన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్ అయితే), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థులని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కు పంపడంలో, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని, బందోబస్తు విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటిసారి ముగ్గురు మంత్రుల పేర్లతో నిర్వహించిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్స్ ఆవిష్కరణ

**ఖమ్మం రూరల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**




ఖమ్మంరూరల్ మండల పరిధిలోని కరుణగిరి వద్ద అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు సంబంధించిన టీషర్ట్ ను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కమర్తపు మురళి మరియు కాంగ్రెస్ పార్టీ డిస్టిక్ మైనార్టీ చైర్మన్ ఎండి హుస్సేన్ ఆవిష్కరించి మాట్లాడారు . మొట్టమొదటిసారి ముగ్గురు మంత్రుల పేర్లతో నిర్వహించిన టీపీబీఎల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందని . ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు . ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షుడు బోజెడ్ల సత్యనారాయణ , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , జహీర్ , ఆరీఫ్ , ఉపేందర్ , నవీన్ , బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# న్యాయవాద సోసైటీ అధ్యక్షుడు గా రాజశేఖర్ రెడ్డి.

**ఖమ్మం లీగల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**



ఉత్కంఠ భరితంగా జరిగిన న్యాయవాద సహకార సంఘం 4 డైరెక్టర్ ల పదవులకు మంగళవారం జరిగిన ఎన్నికల లో మొత్తం ఓట్లు 472 ఓట్లు కు గాను 380 ఓట్లు పోలైనాయి. ఈ ఎన్నికల లో గెలుపొందిన అభ్యర్థులు 1,పలివెల శ్రీ లక్ష్మీ 2,అనుముల నరసింహారావు 3, భుక్యా రమేష్ 4, దేవకి శ్రీనివాసరావు లు గెలుపొంది నారని ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం సోసైటి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోసైటి అధ్యక్షుడు గా కాసర్ల రాజుశేఖరరెడ్డి , ఉపాధ్యక్షుడు గా మహ్మ ద్ రఫీ ప్రదాన కార్యదర్శి గా నోముల వెంకటేశ్వరరావు జాయింట్ సెక్రటరీ గా పిడతల రామ్మూర్తి కోశాధికారిగా యాసా కాంతి కుమారి లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గుద్దేటి రమేష్ , అసిస్టెంట్ ఎన్నికల అధికారి కొప్పుల రవి కుమార్ లు ప్రకటించారు.

# తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించారు

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ, న్యాయవాదుల కష్టసుఖాలలో తాము భాగస్వాములు అవుతామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు.కష్టజీవి, నిబద్ధత,విషయ పరిజ్ఞానం కలిగిన,అన్ని అర్హతలు ఉన్న సమర్థులైన బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపునకు మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

ఈ సందర్భంగా రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవిచంద్రను న్యాయవాదులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమ్మేళనంలో సీనియర్ న్యాయవాదులు బిచ్చాల తిరుమల రావు, గొల్లపూడి రామారావు,కన్నాంబ,సుగుణాకర్ రావు, కొత్త వెంకటేశ్వరరావు,తోఫిఖ్ అహ్మద్, లక్ష్మణ్ రావులు పాల్గొని ప్రసంగించారు.

# దివ్యాంగులకు 85 సంవత్సరంల పైబడిన వృద్ధులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పిస్తాము జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి. ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, 85 ఏండ్లు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హోం ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మూడు రోజుల పాటు, ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు హోం ఓటింగ్ నిర్వహించబడుతుందన్నారు. హోం ఓటింగ్ రూట్ షెడ్యూల్ ను పొలిటికల్ పార్టీలకు, పోటీచేసే అభ్యర్థులకు ముందుగా తెలియపర్చాలన్నారు. హోం ఓటింగ్ లో ఓటింగ్ గోప్యత పాటించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను మే 4 నుండి మే 8 వరకు చేపట్టనున్నట్లు, ఇందుకై నియోజకవర్గ ప్రధాన కార్యస్థానాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఓటు ఉన్న సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేస్తారని, ఇతర నియోజకవర్గాల్లో ఓటు ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని ఆయన తెలిపారు. ప్రతిరోజు హోం, పోస్టల్ బ్యాలెట్ ల వివరాలు సంబంధిత ఏఆర్ఓ కు సమర్పించాలన్నారు. బ్యాలెట్ పేపర్ లో ఓటింగ్ విషయమై చేయాల్సిన, చేయకూడని పనులపై ప్లెక్సీ ని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. స్ట్రాంగ్ రూం లు తెరవడం, మూయు సందర్భంలో ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్ భర్త వేధింపుల నుండి కాపాడండి

- టెండర్ తో పొందిన మున్సిపాలిటీ షాపును క్యాన్సిల్ చేయిస్తానని వేధింపులు
- షాపుకు తాళం వేసి ఫోన్ ద్వారా బెదిరింపులు
- విలేకరుల సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న 4వ డివిజనకు చెందిన బాధితుడు షేక్ వలి

ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్ ప్రకారం గత నాలుగు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న మున్సిపాలిటీ పరిధిలో వేలంపాట ద్వారా డిడి, డిపాజిట్, మూడు నెలల అడ్వాన్స్, 3 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ తో డిసెంబర్ 2023లో అధికారికంగా షాపును పొందితే డిప్యూటీ మేయర్ భర్త ముక్తార్ తనను కలవలేదని, బ్రతిమలాడలేదనే అక్కసుతో నీ అంతు చూస్తానని, నీ షాపును క్యాన్సిల్ చేయిస్తానని ఫోన్ ద్వారా బెదిరిస్తున్నాడని 4వ డివిజన్ కు చెందిన షేక్ వలి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వలి మాట్లాడుతూ... నిబంధనలకు లోబడి, అన్ని షరతులకు తలొగ్గి లీజ్ అగ్రిమెంట్ తో పొందిన మున్సిపాలిటీ కి చెందిన షాపును నెలకు రూ. 20,500ల రెంటు, 50వేల డిపాజిట్, 3 నెలల అడ్వాన్స్ ల అనుమతితో పొందిన షాపును, ఆ షాపుకు తాళం వేసి నన్ను సంప్రదించకుండా ఎలా షాపు నడుపుతావని డిప్యూటీ మేయర్ భర్త ముక్తార్ ఫోన్ ద్వారా బెదిరిస్తున్నాడని ఆరోపించాడు. ఆ షాపుకు విద్యుత్ మీటర్ బకాయితో ఉందని కరెంటు ఇవ్వడం కలవదని తెలపడంతో కరెంటు లేక మూడు నెలలుగా రెంటు కడుతూనే ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా, మున్సిపల్ అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో చరణ్, శ్రావణ్ పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు జిల్లాలో 115 కేంద్రాలు జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.

ం ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.



ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన పూర్వ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్ష లో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 115 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 83600 పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు, ఇందులో 50513 మంది పురుషులు, 33083 మంది మహిళలు, 4గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు భక్తులందరూ హాజరు కావాలి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :** కాకరవాయి గ్రామం లో రామ మందిరం వద్ద జరిగే శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకు కోర్చిన సీతారాములవారి కళ్యాణానికి భక్తులందరూ హాజరై విజయవంతం చేయాలని శ్రీరామనవమి ఉత్సవ కమిటీ తెలిపింది

## జగన్మోహన్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

**- తెలంగాణ మాజీ వైఎస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోసిరెడ్డి**

**ఖమ్మం, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి.** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జన హృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విజయవాడలో జరిగిన దాడిని తెలంగాణ మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోశిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇది హేయమైన చర్య అన్నారు. 2024 ఎన్నికల రణరంగంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి చేతకాకనే ప్రతిపక్ష కూటమి ఇలాంటి దుర్మార్గపు చర్యలకు దారుణమైన దాడులకు పాల్పడటం పిరికిపందల చర్య అన్నారు. దీనికి ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని లక్షల మంది తల్లుల ఆశీర్వాదం ఉన్నది కాబట్టే వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన నిందితులు ఎవరైనా సరే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

## చితికిపోతున్న చిరు వ్యాపారులు

**-అండగా ఉంటాం అన్న సిపిఐ.**

**ఖమ్మం కార్పొరేషన్ ఎయిర్టెల్ 16 ప్రజా జ్యోతి.** కార్పొరేట్ రంగం విస్తరించడం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వెరసి చిరు వ్యాపారులు చితికిపోతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు తెలిపారు, చిరు వ్యాపారులను ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కొత్త బస్టాండ్ సెంటర్లో వివిధ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి సమావేశం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో మంగళవారం జరిగింది. వ్యాపారాలు సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరు వ్యాపారులకు గతంలో బ్యాంకులు రుణాలు ఇచ్చేవని కానీ ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదన్నారు. బిజెపి కార్పొరేట్ శక్తులకు అండగా నిలబడి చిరు వ్యాపారులను మింగేస్తున్నారని కార్పొరేట్ సంస్థలు మొత్తం వ్యాపార సామ్రాజ్యాన్ని కబళించి వేస్తున్నాయని శ్రీనివాసరావు తెలిపారు. అనేక మంది చిరు వ్యాపారులు ఇప్పటికే వ్యాపారాలను వదిలి గుమస్తాలుగా, రోజు కూలీలుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు సంఘంగా ఏర్పడి తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని అందుకు సిపిఐ అన్ని వేళల అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎస్ కె సైదా, మేకల రవి, ఎండి యూసఫ్, చిరు వ్యాపారులు నర్సింహాచారి, శేఖర్, కామేష్, సాయి, సికిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సతీమణి విస్తృత ఎన్నికల ప్రచారం



**బోనకల్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు సతీమణి తాండ్ర వినీలరావ్ మంగళవారం బోనకల్,రావినూతల గ్రామాలలో పర్యటించి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వీధి వీధికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో ఆమె వెంట మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం బలమైన ఆర్థిక దేశంగా ఎదగాలంటే మోడీ లాంటి నాయకుడు అవసరమని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిందిగా ఆమె కోరారు. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపిస్తే బోనకల్ మండల కేంద్రంలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న డిగ్రీ కాలేజీలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, అదేవిధంగా మండల ప్రయాణికుల సౌకర్యార్థం కోసం శాతవాహన ఎక్స్ప్రెస్ ను ఆపేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో 400 పైగా సీట్లను కైవసం చేసుకుని మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నారని హితవు పలికారు.బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను గెలిపించుకోవడం వలన ఖమ్మం జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు,బిజెపి నాయకులు బోళ్ల బిక్షపతి,తాళ్లూరి సురేష్ యార్లగడ్డ రాఘవ,మరీదు పరశురాం,బిజెపి మండల కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు,కారంగుల మురళి తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడతా



## బీజేపీ అభ్యర్థి వినోద్ రావు

**తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్):** గత పాలకులు అభివృద్ధిని విస్మరించి వెనుకబాటుకు కారణమయ్యారని, తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ తనదని ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హామీ ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గం లోఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం లోని మల్లారం,బాలంపేట, అన్నారుగూడెం, బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాలలో అయన ఈరోజు పర్యటించి ఓటరు మహాశయులను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగిస్తూ ప్రచారం నిర్వహించారు.తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థ తాండ్ర వినోదరావుతోపాటుగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజులు కలసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లారం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈఅభివృద్ధి ఇంకా కొనసాగాలంటే మరొక్క మారు నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని వారి సైనికుడుగా మీ ముందుకు వచ్చానని మీ ఆశీర్వాదం కావాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తదుపరి అన్నారుగూడెం చేరుకున్నప్పుడు ప్రజలు డప్పుచప్పుళ్లతో, కళాకారుల తో కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం బిల్లుపాడు గ్రామస్థులతో మాట్లాడుతూ– అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీని, మరో సారి బీజేపీకి అవకాశం ఇస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో చేసే గణనీయమైన అభివృద్ధి సాధించి భారత్ ను తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దుతారని అందుకని మరో మారు మోడీకి మనమంతా బాసటగా నిలిచి ఆయనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ తల్లాడ మండల నాయకులు గాడ్ కృష్ణారావు చౌద నాగేశ్వరరావు నరేష్ ఎల్లంకి సుధాకర్ రాయల రమేష్ తొండపు మధుసూదనరావు కటుకూరి రవితేజ కొమ్మినేని రామారావు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ.

**కారేపల్లి,ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండలం మైనార్టీ నాయకులు ఎస్.కె గౌస్ఉద్దీన్. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి ఉపాధ్యాయురాలు రఘుపతి సమక్షంలో పది కుర్చీలను వితరణగా అందజేశారు. కుర్చీలు లేక పిల్లలు క్రింద కూర్చోవడంతో విషయం తెలుసుకున్న గౌసిద్దీన్ తన వంతు సాయంగా కుర్చీలను అందజేశామన్నారు.మానవతా దృక్పథంతో అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను అందజేసిన గౌసిద్దీన్ కు అంగన్వాడి ఉపాధ్యాయురాలు రఘుపతి,ఆయా శోభ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టంటం వెంకన్న,రావుల సమ్మయ్య,రావుల రాజశేఖర్, కంకణాల సతీష్,సుజాత,పద్మ,షేక్ సద్దాం,బూది,ఖ లియుల్లా ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

## హమాలీ కార్మికుల ముఠామేస్త్రి గొడ్ల కిసింది..

**తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్మికుడికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హమాలీ కార్మికుల అన్నారుగూడెం ముఠామేస్త్రి గొడ్ల కిసింది అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు తమ కార్మికులు ఆర్థిక సాయంతో పాటు నిత్యం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క హమాలి కార్మికుడికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వీటన్నిటికీ ఆర్థికంగా సహకరించిన హమాలి కార్మికులతో పాటు ముఠామేస్త్రి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు.. జి.బాబు, ఇ. బాబు సూరి, రంగ,నరసింహారావు, జన్ని , యాకోబు,లక్ష్మయ్య, రాములు, కృష్ణ, ప్రసాద్,నరేష్ ఇ.నాగేశ్వరరావు అబ్బాసు, మనోజ్,సంజీవరావు చిన్న నరసింహారావు తిరుపతిరావు కె.వెంకటి, జి.రవి, జనార్ధన్ ఇసనపల్లి వెంకటి, ఇసనపల్లి లోకయ్య, ఇసనపల్లి బాబు రాకేష్,పాపారావు సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజును సత్కరించి మిఠాయి తినిపించిన పువ్వాడ,నామ

**ఖమ్మం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవిచంద్రను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత,బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావులు శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు.బీఆర్ఎస్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ముఖ్యుల సమావేశం మంగళవారం మధ్యాహ్నం మాజీ మంత్రి అజయ్ కుమార్ నివాసంలో ఏర్పాటైంది.రవిచంద్ర రాజ్యసభకు రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికై తన నివాసంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా అజయ్ కుమార్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి ఎంపీ నాగేశ్వరరావుతో కలిసి మిఠాయి తినిపించారు.

